సాక్షి చిత్తూరు

సోమవారం । 13 । ఫిబ్రవరి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.54,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,150

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.70,000
రిటైల్ వెండి గ్రాము	రూ.72

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	17
తిరుపతి	35	18
తిరుమల	30	13
గూడూరు	35	19
నగరి	36	18



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బైరెడ్డిపల్లికి చెందిన కళాతరంగిణి బృందం చేసిన జానపద, కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి.

న్యూస్‌రీల్

చంద్రుడిపై చంద్రశేఖరుని కటాక్షం



తిరువీధుల్లో విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లెలోని ప్రముఖ శ్రీసర్వమంగళాదేవి సమేత పళ్లికొండేశ్వరస్వామి ఆలయ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు కటాక్షించారు. ఉదయం ఆలయంలో స్వయంభు శ్రీవాల్మీకేశ్వరస్వామి, శ్రీమరగదాంబిగ తాయారు, శ్రీ పళ్లికొండేశ్వరస్వామి, శ్రీరామలింగేశ్వరస్వామి, దాంపత్య దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. యాగ పూజలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవమూర్తులను పట్టుపీతాంబరాలు, గజ పుష్పమాలలు, విశేషాభరణాలతో అలంకరించారు. చంద్రప్రభ వాహనంపై పరమేశ్వరుడిని, తిరుచ్చి వాహనం పార్వతీదేవిని కొలువుదీర్చి ఊరేగించారు. ముందు కోలాట ప్రదర్శనలు సాగుతుండగా వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు నడుమ వాహన సేవ కనువిందుగా సాగింది. అడుగడుగునా భక్తుల కర్పూర నీరాజనాలు సమర్పించి తరించారు. ఆలయ చైర్మన్ ఏవీయం బాలాజీ రెడ్డి, బోర్డు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

15 నుంచి తలకోన బ్రహ్మోత్సవాలు

ఎర్రావారిపాళెం: తలకోన సిద్ధేశ్వరస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 15న ప్రారంభమై 19న సిద్ధపూజతో ముగుస్తాయి. భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈవో జయకుమార్ తెలిపారు. రాత్రి జాగరణ, వరపడుట, పార్కింగ్, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలు, దర్శన క్యూలైన్లు, అంగళ్ల నిర్వహణ, అన్నదానం తదితర కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు సౌకర్యంగా అన్ని మార్గాల నుంచి ఆర్టీసీ బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులు ప్రణాళిక రూపొందించారు.

- 15న మహాగణపతి పూజ, గోపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, కలశస్థాపన, రుద్ర పారాయణం, సాయంత్రం 4 గంటలకు నందీశ్వరుడికి అభిషేకం, ధ్వజారోహణం చేపడతారు.
- 16న మహాగణపతి పూజ, సుబ్రమణ్యస్వామికి సహస్రనామ కుంకుమార్చన, మహాగణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, మహామృత్యుంజయ హోమం, సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం, సిద్ధేశ్వరిదేవికి సహస్ర నామ కుంకుమార్చన, రుద్ర హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు.
- 17న ఉత్సవమూర్తులకు అభిషేకం, నక్షత్ర హోమం, సాయంత్రం 6 గంటలకు నెరబైలులో సిద్ధేశ్వరి అమ్మవారి సమేత సిద్ధేశ్వర స్వామి వార్ల గ్రామోత్సవం ఉంటాయి.
- 18న సిద్ధేశ్వరి అమ్మవారి సమేత సిద్ధేశ్వర స్వామి వారికి ఉదయాతూర్పర్వం 3 గంటలకు రుద్రాభిషేకం, 5 గంటలకు స్వామి, అమ్మవార్ల సర్వదర్శనం ఉంటాయి. మధ్యాహ్నం 3 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, సాయంత్రం 7 గంటలకు ఊరేగింపు, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పుణ్యాకాలలో మహాన్యాసపూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం చేస్తారు.

యువ జనం.. సేవా సైన్యం

ఇంజినీరింగ్ చదివే ఇద్దరి యువకుల మనసులో మెదిలిన సేవాగుణం వేలాది మంది హృదయాలను కదిలించింది. అందుబాటులో ఉన్న సోషల్ మీడియా ద్వారా సేవా కార్యక్రమం ఓ ఉద్యమంలా మారింది. యువజనం సేవా సైన్యంగా రూపుదిద్దుకుంది. రక్తదానం నుంచి అభాగ్యులను ఆదరిస్తూ అంతిమ సంస్కారం వైపు కదిలింది. ఈ యువదళం స్వచ్ఛంద సేవ చేసి సంతృప్తి చెందుతోంది. చందాలు అడిగేది లేదు. విరాళాలు స్వీకరించేది లేదు.. ఎక్కడ రక్తం అవసరం ఉందో అక్కడ వచ్చి వాలిపోతుంది ఈ దళం. ఎనిమిదేళ్లలో వెయ్యిమందికిపై రక్తదానం చేసింది. ఒక్క ఫోన్ కాల్‌తో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉంటుంది యువగణం.



ఇటీవల పలమనేరులో ఓ అనాథకు అంతిమ సంస్కారానికి ఏర్పాట్లు చేస్తున్న యువకులు



పలమనేరు బ్లడ్‌డోనర్స్, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ ఫేస్‌బుక్ పేజీ

- ఇద్దరితో ఆరంభమై.. వేలాదిమందికి చేరిన వైనం
- పలమనేరు బ్లడ్ డోనర్స్‌గా ఫేస్‌బుక్ పేజీ
- ఈ గ్రూపులో 4,756 మంది రక్తదాతలు
- ఎనిమిదేళ్లలో వెయ్యిమందికి పైగా రక్తదానం
- అనాథ శవాలకు అంత్యక్రియలు చేస్తున్న సేవాదళం

పలమనేరు: అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకనప్పుడు ఆ ఇబ్బంది పడిన పడిన వారికే తెలుస్తుంది. తమకొచ్చిన కష్టం ఇతరులకు రాకూడదనే తలంపుతో ఇద్దరు యువకులు చేసిన ఓ ప్రయత్నం ప్రస్తుతం ఓ పెద్ద ఉద్యమంలా మారింది. తాము సైతం అంటూ వీరిబాటలో నేడు వేలాది మంది చేరారు. అత్యవసరమైనప్పుడు రక్తం కావాల్సిన వారు ఓ ఫోన్‌కాల్ లేదా ఎస్ఎంఎస్ చేస్తే చాలు అవసరమైన బ్లడ్ గ్రూప్ దానం చేయడానికి యువత ముందుకొస్తున్నారు. జిల్లాలోని ఏ ప్రాంతమైనా సరే అక్కడి ఆస్పత్రికి దగ్గరగా ఉన్న సేమ్ గ్రూపు బ్లడ్ ఉన్న దాతలు బాధితుల వద్దకెళ్లి రక్తాన్ని అందిస్తున్నారు. పలమనేరు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతుండగా నాగశివప్రసాద్, జ్ఞానేష్ పలమనేరు బ్లడ్‌డోనర్స్ పేరిట ఫేస్‌బుక్‌లో 2014లో ఓ పబ్లిక్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. కేవలం ఇద్దరు స్నేహితులతో ప్రారంభమైన ఈ అకౌంట్‌లో ప్రస్తుతం 4,756 మంది దాతలు ఉన్నారు. ఇంకా పలువురు ఈ గ్రూపులో చేరుతున్నారు. దీంతో పాటు వాట్సాప్‌లోనూ పలమనేరు బ్లడ్ డోనర్స్ గ్రూపును ఏర్పాటు చేశారు. వీరే పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట అనాథలకు ఆపద్బాంధవులుగా మారారు. పలమనేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో అనాథలెవరైనా మృతి చెందితే వారి సంప్రదాయం మేరకు అంత్యక్రియలను నిర్వహిస్తున్నారు.

చిన్నపాటి సంఘటనతో మొదలైన ఆలోచన

ఓ రోజు పలమనేరులోని సాయిబాబా ఆలయం వద్ద నాగశివప్రసాద్, జ్ఞానేష్ ఉండగా అదే ఆలయానికొచ్చిన ఓ భక్తురాలు అనారోగ్యానికి గురైంది. దీంతో ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించగా ఇక్కడి బ్లడ్‌బ్యాంకులో రక్తం లేదన్నారు. దీంతో బ్లడ్ కోసం చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లగా దొరకలేదు. తిరిగి కుప్పంలోని పీఈఎస్ మెడికల్ కళాశాలకెళ్లి రక్తాన్ని కొనుగోలు చేసి రోగికి అందివ్వాల్సి వచ్చింది. నాడు రక్తం కోసం ఆ ఇద్దరు స్నేహితులు పడిన కష్టంతోనే వారిలో ఈ కొత్త ఆలోచనకు బీజం పడేలా చేసింది.




ఆపదలో ఉన్న వారికి రక్తం అందిస్తున్న గ్రూపులోని యువకులు(ఫైల్)

ఇప్పటికి వెయ్యిమందికి పైగా రక్తదానం

ఎనిమిదేళ్లుగా ఈ గ్రూపు నిర్వాహకులు వెయ్యిమందికి పైగా రక్తదానం చేశారు. ఇందులో 250 దాకా అత్యవసర కేసులే. ప్రస్తుతం ఈ గ్రూపు నిర్వాహకులు ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్‌ల ద్వారా ఆసక్తి గల వారిని గుర్తించి వివరాలను నమోదు చేస్తున్నారు. ఇందులో బ్లడ్‌గ్రూప్, ఫోన్‌నంబర్, చిరునామా తదితరాలను పొందుపరచి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సినపుడు ఏ గ్రూపు అవసరమో ఆ దాతలను సంబంధిత ఆస్పత్రికి వెంటనే పంపుతున్నారు.

రక్తం కావాలంటే

ఆపదలో ఉన్న వారు ఎవరైనా సరే రక్తం కావాలంటే 9491461469కు ఫోన్ చేయవచ్చు. లేదా పలమనేరు బ్లడ్ డోనర్స్ ఫేస్‌బుక్ అకౌంట్‌కు పోస్ట్ చేయొచ్చు. కనీసం ఎస్ఎంఎస్ లేదా మెసెంజర్, హ్యాంగౌట్ చేసినా చాలు. ఈ గ్రూపు తక్షణమే స్పందిస్తుంది. ఏదేమైనా సేవా భావంతో యువత ఆపదలో ఉన్న ఎందరో ప్రాణాలను కాపాడడం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

అంతిమ సంస్కారాలు

ఇదే సభ్యులు పలమనేరు హెల్పింగ్‌హ్యాండ్స్ పేరిట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. రాత్రిపూట ఈ బృందం పట్టణంలో తిరుగుతూ అనాథలు, బిక్షగాళ్లను గుర్తించి వారికి దుప్పట్లను అందజేస్తుంటారు. ఆహారం లేక నీరసించిన వారికి భోజనాన్ని అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలను అందిస్తున్నారు. మరీ ముఖ్యంగా అనాథలు చనిపోతే వారికి అంత్యక్రియలను సైతం వీరే చేస్తుండడం గొప్పవిషయం. ఇప్పటికే పలువురు అనాథలకు వీరు అంతిమ సంస్కారాలను నిర్వహించి మానవత్వానికి మారుపేరులా నిలిచారు. వీరి సేవలను సోషల్‌మీడియాలో గమనిస్తున్న యువకులు తాము సైతం అంటూ వీరితో చేతులు కలిపి సమాజ సేవలోకి వెళుతున్నారు.

సేవచేయడంలోనే తృప్తి



ఓ మహిళ వైద్యానికి అవసరమైన రక్తం కోసం పడిన కష్టం ఇన్ని సేవలకు కారణమైంది. సేవలు చేస్తున్నకొద్దీ ఇంకా సేవలు చేయాలనే ఆలోచన పుట్టింది. ఇలాంటి సేవాభావాలున్న యువత నాతో చేయికలిపింది. అందరి కృషితోనే సేవలు చేయగలుగుతున్నాం. సేవచేయడంలో ఉన్న తృప్తి ఏంటో చేసేవారికే తెలుస్తుంది.

– నాగశివప్రసాద్, పలమనేరు

సేవ నిజాయితీగా ఉండాలనే...



మనం చేసే సేవ నిజాయితీగా ఉండాలనే ఉద్దేశంతో మేం ముందుకెళుతున్నాం. మా సేవలను గమనించిన చాలామంది స్నేహితులు మాతో కలిసి ప్రయాణం చేస్తున్నారు. ఇప్పుడు మేము కొందరు కాదు చాలామంది కలసి సేవ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఎటువంటి లాభాపేక్షలేని సేవలందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాం.

– జ్ఞానేష్, పలమనేరు

కోటీశ్వరులకు కొమ్ముకాస్తున్న టీడీపీ

- ఒక కులం వెంట పరుగెడుతున్న లోకేష్ యువగళం యాత్ర
- డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ధ్వజం



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

తిరుమల/చిత్తూరు రూరల్: టీడీపీ ఎప్పుడూ కోటీశ్వరులకు కొమ్ము కాసే పార్టీ అని, అందుకే నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఒక్క కులం వెంట పరుగెడుతోందని డెప్యూటీ సీఎం నారాయణస్వామి విమర్శించారు. ఆదివారం ఆయన స్వామివారి నైవేద్య విరామ సమయంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. దేశమంతా ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తోందన్నారు. వెన్నుపోటుదారులు అంతా ఒక్కటైనా సీఎం జగన్‌ను ఏమీ చేయలేరని చెప్పారు. అప్పట్లో జగనన్న చేపట్టింది ప్రజా సంకల్పయాత్ర అని, అందుకే అప్పట్లో ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. ఇప్పుడు నారా లోకేష్‌ది రంజింపని పాదయాత్ర..మెప్పించని స్పీచ్ అని దుయ్యబట్టారు. యాత్రకు జిల్లాలో జనాలు రాకపోవడంతో తమిళనాడు ప్రజలను కూలీలుగా తోలుకొస్తున్నారన్నారు. చంద్రబాబు కూడా తన సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందుకు జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నియామకమే నిదర్శనమన్నారు. బెంగళూరు నుంచి తమ సామాజికవర్గం వాళ్లను తీసుకొచ్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో జగనన్న మంజూరు చేసిన రోడ్డు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వనదుర్గాపురం, డీఎస్ కండ్రిగలో ఫారెస్ట్ శాఖ క్లియరెన్స్ ఇచ్చిందని, రూ.194 కోట్లతో అగ్రిమెంట్ అయి రేపో, ఎల్లుండో రోడ్డు వేస్తున్నామని తెలిపారు. దళిత వర్గాలను అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. ఆయనతో పాటు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఉన్నారు.

హోరాహోరీగా టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు

తిరుపతి అలిపిరి: టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. 45 ఏళ్లు పైబడిన మహిళల డాడ్జిబాల్ పోటీల్లో శోభారాణి విజేతగా నిలవగా నిర్మల రన్నరప్‌గా నిలిచారు. 45 ఏళ్లలోపు మహిళల డాడ్జిబాల్ పోటీల్లో ద్రాక్షాయణి విజేతగా నిలవగా పద్మజ రన్నరప్‌గా నిలిచారు. విశ్రాంత మహిళా ఉద్యోగుల బాల్ బాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో సుమతి, లలితమ్మ జట్టు విజయం సాధించగా, భారతి, కృష్ణవేణి జట్టు రన్నరప్‌గా నిలిచింది. విశ్రాంత పురుష ఉద్యోగుల బాల్ బాడ్మింటన్ ఫైనల్స్ పోటీల్లో బాలసుబ్రమణ్యం జట్టు విజయం సాధించగా గోపాలకృష్ణ మూర్తి జట్టు రన్నరప్‌గా నిలిచింది.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టరేట్ హరినారాయణన్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్పందన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయవచ్చని ఆయన సూచించారు.


ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

- ఈ నెల 18 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ఈ నెల 22న తుది జాబితా
- మార్చి 13న పోలింగ్

చిత్తూరు కలెక్టరేట్ : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ముసాయిదా జాబితాను అధికారులు ఆదివారం విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రాజసింహులు పదవీకాలం ముగుస్తుండడంతో ఆ స్థానానికి మార్చి 13న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు ఆర్ఓ జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ఏఆర్ఓ రాజశేఖర్ పకడ్బందీగా కసరత్తు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారు. అందులో ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 18వ తేదీ వరకు ఇచ్చేందుకు అవకాశం కల్పించారు. అనంతరం వచ్చే అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఈ ఎన్నికలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాతిపదికన ఒక్కో డివిజన్‌లో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా ఉండే ఎక్స్‌అఫీషియో మెంబర్లు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కే రోజా, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, భూమన కరుణాకర రెడ్డి, వెంకటేగౌడ, నవాజ్‌బాషా, ప్రతిపక్ష నాయకుడు కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబునాయుడు, ఎమ్మెల్సీలు భరత్, రాజసింహులు మొత్తం 11 మంది, ఎంపీటీసీలు 872 మంది, జెడ్పీటీసీలు 65 మంది, కార్పొరేటర్లు 272 మొత్తం 1,220 మంది ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారు.

విడుదలైన స్థానిక సంస్థల ఓటర్ల జాబితా ఇలా..


డివిజన్ పేరు	ఎంపీటీసీ	జెడ్పీటీసీ	మున్సిపల్ కార్పొరేటర్స్	ఎక్స్ అఫిషియో మెంబర్లు	మొత్తం
శ్రీకాళహస్తి	144	11	0	0	155
తిరుపతి	109	08	76	1	194
నగరి	71	07	29	1	108
చిత్తూరు	124	10	50	3	187
పలమనేరు	153	10	57	2	222
కుప్పం	67	04	25	3	99
మదనపల్లి	204	15	35	1	255
మొత్తం	872	65	272	11	1220



అమ్మాయిల సంఖ్యే తక్కువ

రోజురోజుకు అమ్మాయిల జననాల సంఖ్య తక్కువగా నమోదవుతోంది. రోజువారీ కాన్పుల సంఖ్యను పరిశీలిస్తే అబ్బాయిల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. జిల్లాలో ఈ ఏడాది నమోదైన గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతోంది. ప్రభుత్వం లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం మోపుతోంది. అయినా అక్కడక్కడా లోగుట్టుగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అమ్మాయి అని తెలియగానే పురిట్లోనే చంపేస్తున్నారు. దీన్ని అధిగమించడానికి వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం సిద్ధమైంది.

- లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రభుత్వం ఉక్కుపాదం
- అయినా లోగుట్టుగా పరీక్షలు
- ఆడపిల్ల అనగానే పురిట్లోనే చంపేస్తున్న వైనం
- ఏటా పెరుగుతున్న మగ పిల్లల సంఖ్య
- శిశుమరణాల కట్టడికి ప్రభుత్వం చర్యలు



చిత్తూరు రూరల్: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో జన్మించిన జననాల సంఖ్యలో మగ శిశువుల కంటే ఆడశిశువులే తక్కువగా పుడుతున్నారు. కొన్నేళ్ల కిందట వరకు ఆడ, మగ జననాల మధ్య వ్యత్యాసం పెద్దగా ఉండేది కాదు. ప్రస్తుతం లింగ నిష్పత్తిలో గతంలో లాగానే మార్పులు కనిపిస్తున్నాయి. 2022 (ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు) ఏడాదిలో చూస్తే లింగ నిష్పత్తి 835గా ఉందని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా నిషేధించింది. అధికారుల తరచూ తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ కట్టడికి చర్యలు చేపడుతున్నారు. అయినా కొన్ని డయాగ్నస్టిక్ సెంటర్లు, ప్రైవేటు ఆస్పత్రుల్లో నేటికీ గుట్టుగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జిల్లాలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ దాకా జననాల నమోదును పరిశీలిస్తే జిల్లాలో 1175 మంది అబ్బాయిలకు 981 మంది అమ్మాయిలే ఉన్నట్లు తేలింది.

జిల్లావ్యాప్తంగా చూస్తే..

జిల్లాలో జిల్లా ఆస్పత్రి ఒకటి, ఏరియా ఆస్పత్రి 3, సీహెచ్‌సీలు 7, పీహెచ్‌సీలు 50 దాకా ఉన్నాయి. రోజూ జిల్లావ్యాప్తంగా 50 నుంచి 60 మంది పిల్లలు పుడుతున్నారు. అలాగే ప్రైవేటు ఆస్పత్రులు 35కు పైగా ఉన్నాయి. వీటితో పాటు అనధికారికంగా పలు ఆర్ఎంపీ క్లినిక్‌లలో కూడా ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ఈ కేంద్రాలు అబార్షన్‌కు కేంద్ర బిందువులుగా మారాయి. ఈ కారణంగానే ఆడపిల్లల సంఖ్య తక్కువగా, మగశిశువుల సంఖ్యే అధికంగా నమోదవుతున్నాయి.

పాపం పసి ప్రాణాలు..

మిగతా జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో శిశు మరణాల సంఖ్య తక్కువే. కానీ ఈఏడాది గణాంకాలతో పోల్చితే ఆందోళన కలిగిస్తోంది. 2023(ఏప్రిల్ నుంచి డిసెంబరు)లో గ్రామాలు, పట్టణాల్లో పుట్టినప్పటి నుంచి ఏడాది వరకు 163 శిశు మరణాలు చోటు చేసుకున్నాయి.

గత మూడేళ్లుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జనన వివరాలు (2022 సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు చిత్తూరు జిల్లా మాత్రమే)

వ.సంఖ్య	సంవత్సరం	మగ పిల్లలు	ఆడ పిల్లలు	మొత్తం	నిష్పత్తి
1	2019	31673	22428	60101	898
2	2020	32209	29255	61464	908
3	2021	33414	30222	63636	904
4	2022	1175	981	2156	835

అలాగే 5 ఏళ్లలోపు పిల్లలు ఈ ఏడాదిలో ఐదుగురు మృతి చెందారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తీసుకుంటే కూడా గత నాలుగేళ్లల్లో ఆడపిల్లల సంఖ్య తక్కువగానే నమోదవుతోంది. ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమై ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి శిశుమరణాల కట్టడికి చర్యలు చేపడుతున్నారు.

ఆడబిడ్డల సంఖ్య తగ్గడానికి కారణాలు..

- ఆడపిల్ల అనగానే వివక్షత చూపడం
- నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్‌లు చేస్తూ, భ్రూణ హత్యలకు పాల్పడడం
- వారసత్వం పేరుతో మగబిడ్డ ఉండాలని మూఢనమ్మకం

అవగాహన అవసరం..



ఆడ, మగ అనే వ్యత్యాసం చూడకూడదు. ఇద్దరూ సమానమే. చాలామంది ప్రస్తుత పరిస్థితుల్లో మగ బిడ్డ కంటే ఆడ బిడ్డే మేలనుకుంటున్నారు. ఈక్రమంలో ఇప్పుడు ఈ వ్యత్యాసలు పెద్దగా కనిపించడం లేదు. భ్రూణ హత్యలు కూడా జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటాం. స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాం. వివక్షతపై పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజల్లో కూడా మార్పు రావాలి.

– రవిరాజు, డీఐఓ

కాణిపాకంలో భక్తుల రద్దీ



భక్తులతో నిండిపోయిన కాణిపాకం ఆలయంలోని కంపార్టుమెంట్లు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో ఉదయం నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేశారు. దీంతో రూ.150, రూ.100, ఉచిత క్యూలైన్లు, కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ చర్యలు తీసుకున్నారు. అలాగే వేసవి దృష్ట్యా క్యూలైన్లలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి, తాగునీరు అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నేడు పోలీసు కార్యాలయంలో స్పందన

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉరన్న ఆర్మ్‌డు రిజర్వు (ఏఆర్) కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనను కలిసి మాట్లాడవచ్చని పేర్కొన్నారు.



తొలిసారి నగరి పట్టణంలో అంతర్‌జిల్లాలస్థాయి పోటీలు జరగనున్నాయి. అందుకు నగరిలోని కేవీకే మైదానం వేదికైంది. క్రీడాశాఖ మంత్రిగా ఆర్కేరోజా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నగరిలో తొలిసారి అండర్‌-14 అంతర్‌జిల్లాలస్థాయి కబడ్డీ పోటీలను అట్టహాసంగా నిర్వహించనున్నారు.



కబడ్డీలో శిక్షణ పొందుతున్న బాలురు

గెట్ రెడీ..కబడ్డీ..

- క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా ప్రోత్సాహంతో నగరిలో తొలిసారి అంతర్ జిల్లాలస్థాయి పోటీలు
- అండర్‌-14 కబడ్డీ పోటీలకు రంగం సిద్ధం
- క్రీడాకారులతో కళకళలాడుతున్న నగరి కేవీకే మైదానం
- ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో పోటీలు
- సుశిక్షుతులైన కోచ్‌లతో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ

నగరి : క్రీడలపరంగా నగరి పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. మునుపెన్నడూ లేనంతగా ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తోంది. ప్రస్తుత పాలనలో స్కూళ్లు, కళాశాలలతో పాటు మైదానాలు కూడా క్రీడాకారులతో కళకళలాడుతున్నాయి. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని క్రీడావికాస కేంద్రం (కేవీకే) మైదానంలో ఈ నెల 21 నుంచి 23 వరకు అండర్‌-14 బాల బాలికల 66వ అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలు జరగనున్నాయి. నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీలకే పరిమితమైన నగరి పట్టణంలో క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా ప్రోత్సాహంతో తొలిసారి అంతర్ జిల్లాలస్థాయి పోటీలు జరగనున్నాయి. గతంలో ఇక్కడి నుంచి పోటీల్లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్లే స్థానిక క్రీడాకారులు ఈసారి తమ సొంత మైదానంలోనే అంతర్‌జిల్లాల పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. స్థానిక కబడ్డీ క్రీడాకారుల్లో క్రీడోత్సాహం ఎగసిపడుతోంది. ప్రస్తుతం శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు శిక్షణలో పాల్గొనడంతో మైదానం కళకళలాడుతోంది.

కబడ్డీలో అత్యుత్తమ శిక్షణ..

అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో భాగంగా ఇప్పటికే కేవీకే మైదానంలో ప్రారంభమైన శిక్షణా శిబిరం ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగనుంది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన అండర్‌-14 బాల, బాలికలు కబడ్డీలో శిక్షణ పొందుతున్నారు. ప్రభుత్వం ఎంపిక చేసి నియమించిన సుశిక్షితులైన కోచ్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా శాప్ నుంచి వచ్చే కోచ్‌లు విద్యార్థులకు ఆటలో మెలకువలు నేర్పిస్తున్నారు. ఈనెల 21వ తేదీన 66వ అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు.

తొలిసారి నగరిలో..



ఇప్పటివరకు నగరిలో అంతర్ జిల్లాల పోటీలు జరగలేదు. ఇప్పటివరకు ఐదుసార్లు రాష్ట్ర స్థాయిలో, ఆరుసార్లు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్నా. మంత్రి ఆర్‌కే రోజా నేతృత్వంలో కబడ్డీ ఆటకు ఎన్నడూ లేనంత ప్రోత్సాహం అందుతోంది. అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు నగరిలో తొలిసారి నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి – టి.సునీల్‌కుమార్, కోప్పేడు, నింద్ర

క్రీడాకారులకు ఇది సదావకాశం..



తొలిసారిగా నగరిలో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. కబడ్డీ క్రీడాకారులకు ఇది మంచి సదావకాశం. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. గతంలో నగరి నుంచి జాతీయస్థాయి వరకు వెళ్లి పతకాలు సాధించిన క్రీడాకారులు ఉన్నారు. ప్రస్తుతం క్రీడలకు ఎక్కువ ప్రోత్సాహం లభిస్తోంది. అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీల్లో విజేతలతో పాటు పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తాం.

– వి.సురేష్‌బాబు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, నగరి

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

గంగవరం: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన ఆదివారం జరిగింది. ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి కథనం మేరకు.. మండలంలోని చిన్నూరు గ్రామం సమీపంలో చెరువు వద్ద కొంతమంది పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందడంతో ఎస్‌ఐ, ఐడీ పార్టీతో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న పలమనేరు పట్టణంలోని పట్రమునస్వామి వీధికి చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5 వేలు నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

బోయకొండకు పోటెత్తిన భక్తజనం



ఆలయంలో భక్తుల రద్దీ. ప్రత్యేక అలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లి: గంగమ్మ తల్లి దీవెనల కోసం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చారు. ఆదివారం సెలవుదినం కావడంతో గంగమ్మ దర్శనం కోసం యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయం వద్ద రద్దీ నెలకొంది. కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవంగా పేరుగాంచిన బోయకొండ గంగమ్మను అర్చకులు అత్యంత సుందరంగా అలంకరించారు. కోర్కెలు ఫలించిన భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి జంతు బలులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్‌నారాయణ, ఈఓ చంద్రమౌళి పర్యవేక్షణలో ఉచిత తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో నిర్వహించే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు కలెక్టరేట్ అధికారులు 7 పోలింగ్ కేంద్రాలను ఖరారు చేశారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులను ఆమోదించారు. మార్చి 13న జరిగే ఈ ఎన్నికలకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల, తిరుపతిలో ఎంఆర్‌పల్లి వద్ద ఉన్న మండల పరిషత్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరం, నగరిలో వెలుగు సమావేశ మందిరం, చిత్తూరులో ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరం, పలమనేరులో బాలికల జెడ్పీ హైస్కూల్‌లో రూము నంబర్ 6, కుప్పంలో బాలుర జెడ్పీ హైస్కూల్‌లో రూము నంబర్ 12, మదనపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంను పోలింగ్ కేంద్రాలుగా కేటాయించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ చోరీ

పాలసముద్రం : మండలంలోని వెంగళరాజుకుప్పంలో రైతు సుబ్రమణ్యంకు చెందిన భూమి వద్ద ఉన్న ఓ ట్రాన్స్‌ఫార్మర్‌లో దొంగలు రాగి(కాపర్)ను చోరీ చేసిన సంఘటన వెలుగు చూసింది. దీనిపై బాధితుడు ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ శనివారం సాయంత్రం కూడా ట్రాన్స్‌ఫార్మర్ బాగుందని, ఆదివారం ఉదయం లేచి పొలం వద్దకు వెళ్లి మోటారు వేయాలని చూస్తే ట్రాన్స్‌ఫార్మర్ కింద పడి ఉందన్నాడు. దగ్గరకు వెళ్లి చూస్తే అందులోని ఆయిల్, రాగి(కాపర్)ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారని వాపోయాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ తిరుపతిలో ఉచిత R & AC ట్రైనింగ్ కోర్స్ age 18 to 35, Q: 8th పాస్/ఫెయిల్ మొత్తం సీట్స్ 30, కోర్స్ 30 రోజులు కోర్స్ ప్రారంభం 15.2.23, కోర్స్ పూర్తి చేసుకొనవారికి గుర్తింపు పొందిన సంస్థచే సర్టిఫికేట్ ఇవ్వబడును. ఆసక్తికలవారు సంప్ర: సాయి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ, తిరుపతి సంప్ర: 9550315713, 9391644227.

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

Real Estate

PLOTS FOR SALE

■ తిరుపతి బస్‌స్టాప్ నుండి 6K.M.నేరుగా రామచంద్రాపురం వెళ్లే రోడ్‌లో గల CPR, విష్ణు ప్రియ విల్లాస్ & కార్పొరేట్ ఆకార్డ్, ఢిల్లీ పబ్లిక్, వెరిటాస్ సైనిక్ స్కూల్స్, ప్రముఖ Gate, Emeralds, శ్రీచైతన్య కాలేజీల సమీపాన C.రామాపురం వద్ద 100Feets రోడ్డుకు అనుకొని, 100%వాస్తు, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజ్, అందమైన మొక్కలు, Arch, BTరోడ్స్‌తో Tuda అప్రూవల్ లేఅవుట్స్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్అమ్మబడును. 9505502346.

TO-LET

■ Commercial Space for Rent at Sri Krishna Nagar, Opp: M.R.Palli Panchayat Guesthouse, G & 1st Floor each 2900 sft available. ✆ 9299807900, 9246427776

Services

■ సిబిల్‌తో పనిలేదు, గ్యారంటారులు అవసరం లేదు, ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ వడ్డీతో పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, వ్యవసాయంలోన్లు ఇవ్వబడును. 9988199941.

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టెక్ఓవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా ఋణానికి వర్తిస్తాయి. సంప్రదించండి: 9463846068.

బంగారం కొనబడును

■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

Wanted

■ తిరుపతిలోని శ్రీనివాసా స్పేర్‌పార్ట్స్ షోరూం నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత కల్గిన యువతులు (Female) కావలెను. ఆకర్షణీయమైన జీతం, ✆ 7032031292.

■ గౌతమ్ దంతవైద్యశాల నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. అర్హత:10th/ఇంటర్/ డిగ్రీ /ANM/GNM. సంప్ర: 1st ఫ్లోర్, శ్రీదేవి కాంప్లెక్స్ ఎదురుగా, తిలక్‌రోడ్డు, తిరుపతి, 9642345964.

■ తిరుపతి లోని ప్రముఖ Jewellery Showroom నందు పనిచేయుటకు Salesman మరియు Billing Staff కావలెను. ✆ 77024 96916.

■ తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ కమ్ డ్రైవర్ & స్టీవార్డ్స్, హౌస్‌కీపింగ్, క్లీనింగ్‌స్టాఫ్ Male/ Female కావలెను. ✆ 9100518607, 9052790021.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ తిరుపతి ఆఫీసులో మార్కెటింగ్ రంగంలో పనిచేయుటకు SVIMS, TTD, RTC, రైల్వే, R&B, RTO, A.P. టూరిజం నందు Retd, VRS తీసుకున్న స్త్రీలు, పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9642 000 499.

■ తిరుపతి, మదనపల్లి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అనుభవం 1సం. జీతం: 20వేలు, 12గం. డ్యూటీ. ✆ 9848754999.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ తిరుపతి ఆఫీసులో టెలీకాలర్స్+C.R.O's(CustomerRelation Officers) గా పనిచేయుటకు Ladies మాత్రమే కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. ✆ 7799412641.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ టెలికాలర్స్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను. Sal : 10 to 12 K + Incentives. Qualification: ఇంటర్ / డిగ్రీ. Age : 30 సం॥లోపు. భవాని నగర్, తిరుపతి. సెల్ : 85054 78611.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. వసతి+భోజనం. జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888

■ ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మరియు ఫైనాన్స్ అండ్ చిట్ ఫండ్ కంపెనీలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, రికవరీ ఏజెంట్స్ అర్జెంటుగా కావలెను. జీతం:22000 ఆపైన, రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9985784184

■ తిరుపతి, తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీగార్డ్స్, సెక్యూరిటీ కమ్ డ్రైవర్ & స్టీవార్డ్స్, హౌస్ కీపింగ్, క్లీనింగ్ స్టాఫ్ Male/ Female కావలెను. 9100518607, 9052790021.

■ తిరుపతి శ్రీ సాయి పద్మ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు క్యాషియర్-2 (M/F) బొలెరో డ్రైవర్ , హెవీ లైసెన్స్ గల లారీ డ్రైవర్ కావలెను. ✆ 970 450 0005.

■ Airport Ground Staff &GroundHandling, Ramp Services Loaders Available, S:15 to 22K P.M, Q:10th, Inter, Any Degree P/F, Diploma, ITI Required, ✆ 8712390905.

■ APSRTC, మంగళం డిపో నందు A.C బస్సులకు అటెండర్స్ కావలెను. జీతం: 12,000 to 15,000, రూమ్ సౌకర్యం కలదు. 7997016109, 7075062153, 9807777119.

■ Wanted Teachers, Co ordinator, Care Takers and Security Man, Aayamma for a Pre School in Tirupati, Contact: 8125487777.

■ Wanted a Reputed PlywoodCompany, Tirupati, Require Marketing Sales Manager, Send Resume to ganeshkumar @youvply.com, ✆ 9248000151.

■ పాకాల, దామలచెరువు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age 40 yrs లోపు, Q: 10th ఎత్తు 5.5 సెల్: 80744 32909

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర॥ 7815811791

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. డైలీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్ : 72074 45296

■ Wanted 1.Vice Principal, Salary: 16000/- to 18000/- 2.Marketing Incharge, Salary: 20000/- +, 3.Female Tele Callers Salary: 8000/- to 10000/-. Job Location: Tirupati. Contact: 8978180843, 7036316858

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr. Q:5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd. 7993583999

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి ఏదైనా ప్రయత్నం చేసేముందు పాఠకులు జాగ్రత్త వహించాలి. ప్రకటనకర్తలు చెప్పే విషయాలతో ఈ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించాలి.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. : 375/-
అదనపు లైనుకు రూ. : 90/-
CONTACT : 9440166091, 9951602970

దుమ్మురేపిన కోడెగిత్తలు

- కోనంగిపల్లెలో ఉత్సాహంగా ఎడ్లపందేలు
- పలకల కోసం పోటీపడిన యువత



దూసుకుపోతున్న కోడెగిత్తలు

వెదురుకుప్పం : కోడెగిత్తలు రంకెలేశాయి.. ఎడ్లను కట్టడి చేసి పట్టీలు లాక్కునేందుకు యువత పోటీ పడ్డారు. యువత అరుపులు, కేకలతో ఆదివారం మండలంలోని కోనంగిపల్లెలో జరిగిన పశువుల పండుగ సందడిగా సాగింది. సై అంటే సై అన్నట్లు ఎడ్ల పరుషానికి యువత సాహసానికి మధ్య జరిగిన జల్లికట్టు దుమ్మురేపింది. రంకెలేస్తూ దూసుకుపోయిన కోడెగిత్తలను నిలువరించి యువత తమ ప్రతాపాన్ని చాటుకున్నారు.

పందేనికి సిద్ధం..

పశువుల పండుగ సందర్భంగా గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పశువులను పందేనికి తీసుకొచ్చారు. పలువురు తమ ఎడ్లకు పలకలు, వస్త్రాలు, బెలూన్‌లతో పాటు వివిధ రాజకీయ పార్టీల జెండాలు కట్టి సిద్ధం చేశారు. అప్పటికే అధిక సంఖ్యలో గ్రామానికి చేరుకున్న యువత పందేనికి సై అన్నట్టు అల్లి వద్ద నిలబడ్డారు. ఈక్రమంలో నిర్వాహకులు ఎడ్లను ఉసిగొల్పడంతో రంకెలేసుకుంటూ జన ప్రవాహాన్ని చీల్చుకుంటూ దూసుకుపోయాయి. వాటిని నిలువరించి పలకలు పట్టేందుకు యువత పోటీ పడ్డారు. పలుమార్లు యువకులు ఎంత ప్రయత్నించినా పశువుల దూకుడును కట్టడి చేయలేకపోయారు.

పలకల కోసం పోటీలు ..

జల్లికట్టు సందర్భంగా ఎడ్లను కట్టడి చేసే క్రమంలో పలువురు పశువుల కింద పడ్డారు. పలకలు లాక్కునే సందర్భంలో ఒకరినొకరు తోసుకున్నారు. బహుమతుల కోసం యువకులు అరుపులు, కేకలు వేశారు. ఎడ్లు దారి తప్పి దూసుకుపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. జల్లికట్టు ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన జనం మిద్దెలు, చెట్లు ఎక్కి సందడి చేశారు.

కల్వర్టును ఢీకొన్న కారు

- ఏడుగురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం



కల్వర్టును ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన కారు ముందుభాగం

చంద్రగిరి: జాతీయ రహదారిపై వరుస రోడ్డు ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. గతవారం ఓ కారు కల్వర్టును ఢీకొని ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అదే తరహాలో ఆదివారం బోడంబావి వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్రంగా గాయపడగా, అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం తమిళనాడు నుంచి తిరుపతికి వస్తున్న ఇన్నోవా వాహనం ఆదివారం ఉదయం బోడంబావి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న చంద్రగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రెండు అంబులెన్స్‌లలో తిరుపతి రుయాకు తరలించారు. డ్రైవరు నిద్ర మత్తులోకి జారుకోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్‌లో రుయాకు తరలిస్తున్న సిబ్బంది

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా

ఇ- ప్రొక్యూర్మెంట్ టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.ఎ1/404/2022 తేది : 11-02-2023

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానమునకు సంబంధించి ఈ దిగువ తెలియజేసిన ఐటములకు తేది.09-03-2023 న ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలములు నిర్వహించబడుచున్నవి. ఆసక్తి గల వారు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలముల యొక్క నియమ నిబంధనలు, షరతులు ప్రకారము దేవస్థానం వారు కోరియున్న అన్ని డాక్యుమెంట్లను తప్పనిసరిగా సమర్పించి, టెండరు ధరావత్తు సైకము, టెండరు షెడ్యూల్ సైకము మొదలగునవి డి.డి. ద్వారా మాత్రమే చెల్లించి టెండర్లు & బహిరంగ వేలము నందు పాల్గొనవచ్చును.

క్ర. సంఖ్య	రీజు / లైసెన్సు వివరములు	రీజు/లైసెన్సు మంజూరు చేయుటకు నిర్ణయించిన కాలపరిమితి	ధరావత్తు సైకము రూ.లలో
1	స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము నందు సెల్ ఫోన్లు, కెమెరాలు భద్రపరచుకొను లైసెన్సు హక్కు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 16.03.2023 నుండి తేది. 15.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 5,00,000/-లు
2	దేవస్థాన గోశాల నందలి గోమయమును ఉన్నది ఉన్నట్లుగా సేకరించుకొను లైసెన్స్ హక్కు (బహిరంగ వేలము ద్వారా మాత్రమే)	ఉన్నది ఉన్నట్లుగా	రూ. 20,000/-లు
3	స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానమునకు సంబంధించి శ్రీ స్వామివారి ఆలయం మరియు పరివార ఆలయముల నందు భక్తులచే సమర్పించబడు అన్ని రకముల వస్త్రములను 1 సంవత్సర కాలపరిమితికి ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు (సీల్డు టెండరు & బహిరంగ వేలము) - రెండవ పిలుపు	స్వాధీన పరిచిన తేది నుండి 1 సంవత్సర కాలపరిమితికి	రూ. 20,000/-లు
4	దేవస్థానము స్టోర్సు నందు నిల్వవున్న ఖాళీ చిల్లర, పిండి, పప్పు ప్లాస్టిక్ గోతాలు సేకరించుకొను లైసెన్స్ హక్కు (సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 10,000/-లు
5	దేవస్థానము స్టోర్సు నందు నిల్వవున్న ఖాళీ నూనె, నెయ్యి మరియు జీడి పప్పు డబ్బాలను సేకరించుకొను లైసెన్స్ హక్కు (సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 10,000/-లు
6	దేవస్థానము నందు పూజల ద్వారా మరియు దాతల ద్వారా వచ్చిన బియ్యము సేకరించుకొను లైసెన్స్ హక్కు (సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 10,000/-లు
7	కల్యాణకట్ట ఎదురుగా 10X10 సైజు ఖాళీ స్థలము నందు తాత్కాలికముగా బంక్ ఏర్పాటు చేసుకొని టీ, కాఫీ, కూల్ డ్రింక్స్, సబ్బులు, బ్రష్ లు మొదలైనవి విక్రయించుకొను లైసెన్స్ హక్కు (ఇ టెండర్, సీల్డు టెండరు & బహిరంగ వేలము) పాతది నెంబర్-4	తేది. 16.04.2023 నుండి తేది. 15.04.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
8	స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం ఆలయ పరిసరముల యందు ఫోటోలు తీయు లైసెన్స్ హక్కు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 15.05.2023 నుండి తేది. 14.05.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
9	ఉచిత డార్మిటరీ వద్ద ఖాళీ స్థలము లో 15X15 హోటల్, కూల్ డ్రింక్స్, సబ్బులు, బ్రష్ లు విక్రయించుకొను లైసెన్సు హక్కునకు (ఇ టెండర్, సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 03.05.2023 నుండి తేది. 02.05.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు
10	అన్నదానము ఎదురుగా దేవస్థానము వారు సూచించిన 10X10 సైజు స్థలములో బంకును ఏర్పాటు చేసుకొని సాంప్రదాయ వస్త్రములను బొమ్మలు విక్రయించుకొను లైసెన్స్ హక్కు ఖాళీ చేయుటకు (ఇ టెండర్ సీల్డు టెండరు & బహిరంగ వేలము) పాపు నెంబర్ -3	తేది. 03.05.2023 నుండి తేది. 02.05.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
11	దేవస్థానము వారు సూచించు ఖాళీ స్థలముల యందు తాత్కాలికముగా బంకు ఏర్పాటు చేసుకొని టీ, కాఫీలు, సబ్బులు బ్రష్ లు మరియు కూల్ డ్రింక్స్ విక్రయించుకొను లైసెన్స్ హక్కు 01)కల్యాణకట్ట ఎదురుగా 10X10 సైజు ఖాళీ స్థలము- నెంబర్-3 02)కల్యాణకట్ట ఎదురుగా 10X10 సైజు ఖాళీ స్థలము- నెంబర్-5 03)ఆనంద్ భవన్ హోటల్ నకు ఉత్తరం వైపు గల 10 X 10 సైజు ఖాళీ స్థలము నెంబర్-6 (ఇ టెండర్ సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	ఒక్కొక్క స్థలమునకు విడివిడిగా రూ. 1,00,000/-లు ధరావత్తు చెల్లించవలెను.
12	బస్టాండు ఆవరణలో దేవస్థానము వారు సూచించు ఖాళీ స్థలము యందు తాత్కాలికముగా బంకు ఏర్పాటు చేసుకొని టీ, కాఫీలు, సబ్బులు బ్రష్‌లు మరియు కూల్ డ్రింక్స్ విక్రయించుకొను లైసెన్స్ హక్కు బస్టాండు ఆవరణలో 10X10 సైజు ఖాళీ స్థలము-1 (ఇ టెండర్ సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 03.05.2023 నుండి తేది. 02.05.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు ధరావత్తు చెల్లించవలెను.
13	శ్రీ స్వామివారి పాలాభిషేకమునకు రైతుల నుండి సేకరించిన స్వచ్ఛమైన ఆవు పాలు మరియు పూలమాలలు విక్రయించుకొను లైసెన్సు హక్కు (ఇ టెండర్ సీల్డు టెండరు & బహిరంగ వేలము)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు
14	దేవస్థానము నందు గోశాల నందలి గోవులకు అవసరమైన ఎండుగడ్డి (వరిగడ్డి) సరఫరా చేసుకొనుటకు లైసెన్స్ హక్కు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు
15	దేవస్థానము నందు గోశాల నందలి గోవులకు అవసరమైన ఫీడ్ (దాణా) 18% ప్రోటీన్ కలది సరఫరా చేసుకొనుటకు లైసెన్స్ హక్కు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
16	దేవస్థానము నందు శ్రీ స్వామివారి అలంకరణకు అవసరమైన అరటి చెట్లు, మామిడి తోరణాలు మరియు హోమ కట్టెలు సరఫరా చేసుకొనుటకు లైసెన్స్ హక్కు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
17	దేవస్థానము నందలి శ్రీ స్వామి వారి అలంకరణకు అవసరమైన పూలు, పండ్లు మరియు ఇతర పూజా సామాగ్రి సరఫరా చేసుకొనుటకు లైసెన్స్ హక్కు (ఇ- ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 5,00,000/-లు
18	లడ్డు, వడ, పులిహోర ప్రసాదములు తయారు చేయుటకు 40 మంది పనివారలను సరఫరా చేయుట (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
19	దేవస్థానమునకు అవసరమైన M.V. forms, రిజిస్టర్లు, ఆహ్వాన పత్రికలు ముద్రించి సరఫరా చేయుటకు (ఇ- ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు
20	దేవస్థానమునకు అవసరమైన స్టేషనరీసామాగ్రి సరఫరా చేయుటకు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు & సీల్డు టెండరు)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 1,00,000/-లు
21	దేవస్థానమునకు అవసరమైన కంపోస్ట్ బల్ కవర్లు మరియు క్లాత్ బ్యాగులు సరఫరా చేయుటకు (ఇ- ప్రొక్యూర్మెంట్ మాత్రమే)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
22	దేవస్థానమునకు అవసరమైన కండువాలు, జాకెట్టు పీసులు, సిల్క్ కండువాలు, పట్టు వస్త్రములు సరఫరా చేయుటకు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు మాత్రమే)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 3,00,000/-లు
23	దేవస్థానమునకు అవసరమైన లామినేషన్ ఫోటోలు సరఫరా చేయుటకు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు మాత్రమే)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు
24	దేవస్థానము నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై సెక్యూరిటీ విధులు నిర్వహించుటకు అవసరమైన 18 మంది సెక్యూరిటీ గార్డులను అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సరఫరా చేయుటకు (ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు మాత్రమే)	తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 1 (ఒక్క) సంవత్సరము	రూ. 2,00,000/-లు

టెండరు ధరావత్తు, సీల్డు టెండరు షెడ్యూల్ ధర రూ.2240/-లు (షెడ్యూల్ ధర రూ.2000/- + GST రూ.240/-) DD ద్వారా కార్యనిర్వహణాధికారి, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం, కాణిపాకం వారి పేరున చెల్లుబాటు అగునట్లుగా చెల్లించి టెండర్లు /బహిరంగ వేలము నందు పాల్గొనవచ్చును. 1) ఇ-ప్రొక్యూర్మెంట్ నందు బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేసుకొను ప్రారంభ తేది.15.02.2023న సమయము గం.1.00 ని.ం నుండి. 2) బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేసుకొనుటకు చివరి తేది మరియు సమయము తేది.26.02.2023 న మధ్యాహ్నం 4.00 గం.ల వరకు. 3) బిడ్ డాక్యుమెంటు మరియు హార్డ్ కాపీలు సమర్పించుటకు చివరి తేది మరియు సమయము తేది.27.02.2023 సాయంత్రం 3.00 గం.ల వరకు. 4) టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయము తేది.27.02.2023 సాయంత్రం 4.00 గంటలకు. 5) తేది.09.03.2023న బహిరంగ వేలం పూర్తి అయిన తదుపరి ఇ-టెండర్ల ప్రైస్ బిడ్ తెరవబడును. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in లో apendowments marketing నందు చూడగలరు. లేదా కార్యాలయ ఫోన్ నెం.08573 281747 సెల్ ఫోన్ నెం. 8519948885, 9966374131, 9440166587 ద్వారా తెలుసుకొనవచ్చును. 6) సీల్డు టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తు స్వీకరణ తేది.15.02.2023న నుండి తేది.26.02.2023న సా.5.00 గం.ల వరకు, ధరఖాస్తు వెంట టెండరు షెడ్యూల్ ధర రూ.2240/-లు టెండరు ధరావత్తు సంబంధించిన ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్, ఆధార్ కార్డ్ మరియు పాన్ కార్డ్, GST, వృత్తి పన్నుల నకలు సమర్పించవలెను. అట్లు సమర్పించని యెడల సదరు ధరఖాస్తును తిరస్కరించబడును. 7) టెండరు షెడ్యూలు పొందు తేది మరియు సమయము తేది.27.02.2023న ఉ.10.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు. 8) పూర్తి చేసిన టెండరు షెడ్యూలు టెండరు బాక్సు నందు వేయు చివరి తేది మరియు సమయము తేది.09.03.2023 ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు తేది.09.03.2023 న బహిరంగ వేలము పూర్తి అయిన తదుపరి సీల్డు టెండర్లు తెరవబడును. ఇ-టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా వచ్చిన రేట్లను పరిశీలించి హెచ్చుపాట/హెచ్చు టెండరు రేట్లను మాత్రమే పరిగణన లోకి తీసుకొనబడును. 9) బహిరంగ వేలము మరియు సీల్డు టెండర్లు నందు హెచ్చుపాటదారులు హెచ్చు మొత్తము ఆదే రోజు సాయంత్రం 5.00 గం.లోపు GST 18% తో కలిపి మొత్తము దేవస్థానమునకు జమచేయవలెను.

సం/- ఎ.వెంకటేశు, కార్యనిర్వహణాధికారి మరియు ఉప కలెక్టరు

పోలీస్ లాంఛనాలతో రఫీ అంత్యక్రియలు



హెడ్ కానిస్టేబుల్ రఫీ మృతదేహం వద్ద ప్రభుత్వ లాంఛనాలతో వందనం సమర్పిస్తున్న పోలీసులు, (ఇన్‌సెట్) రఫీ(ఫైల్)

నాయుడుపేటటౌన్: ఓజిలి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ మహ్మమద్ రఫీ(49) ఆదివారం ఆకస్మికంగా మృత్యువాత పడ్డాడు. దీంతో అతని అంత్యక్రియలను సాయంత్రం ముస్లిం శ్మశాన వాటికలో పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. కొద్దిరోజుల కిందట రఫీ గుండెకు సంబంధించి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆదివారం ఆయన అకస్మాత్తుగా అస్వస్థతకు గురై చనిపోయారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి, సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు, ఓజిలి, నాయుడుపేట ఎస్‌ఐలు ఆదిలక్ష్మి, కృష్ణయ్య, వేణు, నెల్లూరు జిల్లా పోలీసు అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీహరి, లక్ష్మినరసయ్య, శేషు, నాయుడుపేట, ఓజిలి స్టేషన్ల పోలీసు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా నుంచి ఏఎస్‌ఐ గంగాధర్ రెడ్డి సారథ్యంలో ప్రత్యేక పోలీసు బృందం హెడ్ కానిస్టేబుల్ రఫీ నివాసం వద్ద పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ముస్లిం శ్మశాన వాటికలో గాల్లోకి మూడురౌండ్లు కాల్పులు జరిపి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.